క్లుప్తంగా

అన్నదానం



పుత్తూరులో అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి

పుత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద మున్సిపల్ చైర్మన్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి.శంకర్, కౌన్సిలర్లు చిట్టిబాబు, బాలాజీ, నాయకులు మోహన్‌రెడ్డి, జనార్ధన్‌యాదవ్, ఈశ్వరయ్యయాదవ్, నారాయణ, నారాయణరెడ్డి, సుదర్శనం, చక్రి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలోనే ఉన్నత విద్య



ట్యాబ్‌లు తీసుకున్న విద్యార్థులతో ప్రజాప్రతినిధులు

పాలసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉన్నత విద్య అందుతోందని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం బలిజకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం మనోహర్ నాయుడు, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. హెచ్‌ఎం మనోహర్ నాయకడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో ధనుంజయులు, రవిరెడ్డి, షణ్ముగరెడ్డి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

గణిత విభాగాధిపతికి సన్మానం



గణిత విభాగాధిపతి డాక్టర్ రుష్మను సన్మానిస్తున్న అధ్యాపకులు

కార్వేటినగరం: క్లిష్టమైన లెక్కలను వేద గణితంలో సులభంగా చేయవచ్చని వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీకళాశాల గణిత విభాగాధిపతి డాక్టర్ ఎస్.రుష్మ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గణిత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుష్మ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో గణితం చాలా కీలకమని వేద గణితంలోని సులభ సూత్రాల ద్వారా గణిత సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. అదేవిధంగా వేద గణిత సూత్రాలను విద్యార్థులకు వివరించారు. అలాగే గణితం మానవ జీవితాలను ప్రభావితం చేస్తుందని అన్నారు. అనంతరం డాక్టర్ రుష్మను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాలసుబ్రమణ్యంఆచారి, సీఎస్ లత, హరిబాబు, శివరామకృష్ణ, జ్యోగి ప్రసాద్, లావణ్య, భార్గవి, జేకేసీ మెంటర్ లోకేశ్వర్ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

శక్తివంతమైన ఆయుధం విద్య



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ శంకర్

పుత్తూరు: విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని, విద్యాభివృద్ధి కోసం వేల కోట్లు ఖర్చు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని మున్సిపల్ చైర్మన్ ఎ.హరి అన్నారు. గురువారం ఆయన స్థానిక గేటుపుత్తూరులోని తమిళ జడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ తిరుమలరాజు, వైస్ చైర్మన్ డి.శంకర్, రిటైర్డ్ టీచర్ భక్తశీలన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోనూ ట్యాబుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు ప్రభుత్వం బంగారు బాటలు వేస్తోందని, ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భువనేశ్వరి, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహిన్, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుధ తదితరులు పాల్గొన్నారు.

జగమంత సంబరం

- భారీ బైక్ ర్యాలీ, సామాజిక సేవా కార్యక్రమాలు
- వాడవాడలా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు
- వచ్చే ఎన్నికల్లో దుష్టచతుష్టయాన్ని తరిమికొడదాం
- మంత్రి ఆర్‌కే రోజా
- బైక్ నడుపుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మంత్రి



కుట్టుమిషన్లు అందిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా



మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

నగరి: జనహృదయనేత.. సంక్షేమ ప్రదాత.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని జగమంత సంబరంగా జరుపుకున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. గురువారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలసి వడమాలపేట మండలం అప్పలాయగుంటలో ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో జగనన్న గోత్ర నామాలపై అర్చనలు, ప్రత్యేక పూజలు చేయించామని, మరో ముప్పై ఏళ్లు జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు పాల్గొనగా అప్పలాయగుంట నుంచి పుత్తూరు పట్టణం మీదుగా నగరి వరకు సీఎం జగన్‌కు జేజేలు పలుకుతూ మహానేత వైఎస్సార్ విగ్రహాలకు, అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. నేడు ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, అందుకు అన్ని విధాలుగా అండగా నిలిచిన జగనన్న పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశం గర్వించదగ్గ విధంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని కొనియాడారు. అనునిత్యం విషం చిమ్ముతూ దిగజారుడు రాజకీయాలు చేసే దుష్టచతుష్టయాన్ని రానున్న ఎన్నికల్లో రాష్ట్రం నుంచి తరిమికొడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి, నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్లు నీలమేఘం, హరి, నియోజకవర్గంలోని ఎంపీపీలు భార్గవి, మునివేలు, దీప, విజయలక్ష్మి, జమున, వైస్‌చైర్మన్లు, వైస్‌ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల, మున్సిపల్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

నగరి మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది సీఎం జగన్ పుట్టిరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉద్యోగులంతా కలిసి కార్యాలయం వద్ద భారీ కేక్‌ను ఏర్పాటు చేయగా మేనేజర్ శేఖర్ కట్ చేసి అందరికీ పంచారు.

మెండుగా సేవా కార్యక్రమాలు

మంత్రి ఆర్కేరోజా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నాయకులు కార్యకర్తల చేత కూడా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేయించారు.

- మంత్రి రోజా తన నివాసం వద్ద గురువారం మధ్యాహ్నం వెయ్యిమందికి అన్నదానం చేశారు.
- పుత్తూరు ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు శిక్షణ పొందడానికి రూ.2.05 లక్షల విలువగల కుట్టుమిషన్లు అందించారు.
- విజయపురం మండలంలో గతంలో ఇళ్లు నిర్మించుకొని పూత పనిచేసుకోలేక అలాగే వదలిపెట్టిన పేదలను గుర్తించి రూ.3 లక్షలు విలువజేసే 800 సిమెంటు బస్తాలను అందించారు.
- సత్రవాడ, కేవీపీఆర్ పేట, ఏకాంబరకుప్పం, క్రొత్తపేట ప్రాంతాల్లో పార్టీ నాయకులు బాలకృష్ణ, గంగాధరం, మురుగ, పురుషోత్తం, బీడీ భాస్కర్, బాబు, మోహన్‌రాజ్‌ల ద్వారా అన్నదానం, వస్త్ర దానం చేశారు.

నింద్రలో..

నింద్ర: మండల కేంద్రమైన నింద్ర బస్టాండ్ వద్ద, కొప్పేడు, కర్పరవేడు, ఇరుగువాయి గ్రామాల్లో స్థానిక నాయకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, ఎంపీటీసీ సభ్యులు విజేష్, మండల కన్వీనర్ వేణురాజు, సర్పంచ్‌లు బాబురెడ్డి, గౌరి, కోఆప్షన్ సభ్యులు అనిల్, మేరి, శివయ్య పాల్గొన్నారు.





సిమెంటు బస్తాలను ఉచితంగా అందిస్తున్న మంత్రి ఆర్కేరోజా, నగరి: మహానేత విగ్రహానికి మంత్రి రోజా నివాళులు



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబీ, ఎంఈఓలు

ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న రాంప్రసాద్ రెడ్డి

గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబీ చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జగనన్న జన్మదినం సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని, అందులో భాగంగా బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేస్తోందన్నారు. మండలంలో దాదాపు 484 మందికి రూ.1.60 కోట్ల విలువ చేసే ట్యాబ్‌లను అందజేశామన్నారు. అనంతరం నెల్లేపల్లి పాఠశాలలోని 79 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ గంగయ్య, హెచ్‌ఎం సుబ్బరత్నమ్మ, విద్యాకమిటీ చైర్మన్ గోవర్ధన్ గిరి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం యుగంధరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

వెదురుకుప్పం: ప్రభుత్వం అందించే ట్యాబ్‌లు విద్యార్థులకు ఓ వరం అని జెడ్పీటీసీ సుకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పేద విద్యార్థులు ఉన్నత విద్యను అందించేందుకు ఉచితంగా అందిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు విద్యార్థులకు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: మండలంలోని అత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ శుభ, దుర్గాదేవి, మండల కన్వీనర్ వేణురాజు, ఎంఈఓ శ్రీధర్ రాజు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, సంస్థ ప్రతినిధులు

నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన జాబ్‌మేళాకు విశిష్ట స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాలో 24 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డా.వేణుగోపాల్ తెలిపారు. టెలీపర్ఫార్మన్స్ కంపెనీ, హైదరాబాద్ పేటీఎం కంపెనీలు ఈ జాబ్‌మేళాను నిర్వహించాయి. టెలీపర్ఫార్మన్స్ కంపెనీ ప్రతినిధులు శివ, లీడ్ మాట్లాడుతూ టెలీ కస్టమర్ అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.16 వేల నుంచి రూ.21 వేల వరకు జీతం ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. పేటీఎం కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని, ఇందులో ఎంపికైన వారికి నెలకు రూ.21 వేలు వేతనం ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఇవ్వడం జరుగుతుందన్నారు.

చెకుముకి సైన్స్ పోటీల్లో ప్రతిభ



నగరి: పోటీలకు హాజరైన విద్యార్థులతో ఎంఈఓ



కార్వేటినగరం: విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓలు

నగరి: పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం స్థానిక ఎస్‌జీఎస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సైన్స్ సంబరాలను మండల విద్యాశాఖాధికారి నమశ్శివాయం, ప్రధానోపాధ్యాయులు పార్వతి ప్రారంభించారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచిన చింతలపట్టెడ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు టీవీ కిరణ్‌కుమార్, ఎండీ సతీష్, కేజీ సంజయ్ ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. గుండ్రాజుకుప్పం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఎస్.నిఖిల, ఎస్.తుషార, ఎస్.ఉమ ద్వితీయ బహుమతి, ముడిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు తేజశ్రీ, ద్రాక్షాయణి, ప్రీతి తృతీయ బహుమతిని అందుకున్నారు. వీరు జిల్లాస్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండలంలోని పాలసముద్రం ఉన్నత పాఠశాలల్లో గురువారం హెచ్‌ఎం మీనాక్షి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి

కార్వేటినగరం: మూఢనమ్మకాలను నిర్మూలించి నవ సమాజ నిర్మాతలుగా విద్యార్థులు రాణించాలని ఎంఈఓ విజయకుమార్ అన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు షీల్డు, ప్రశంసా పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 మనోజ్‌కుమార్ జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, మండల కార్యదర్శి శేఖర్, హెచ్‌ఎం గాయత్రి దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనిషి జీవితంలో సైన్స్ ఒక భాగం

పుత్తూరు: మనిషి జీవితంలో సైన్స్ ఒక భాగమని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో తమ ఆలోచనలకు పదును పెట్టాలని ఎంఈఓ తిరుమలరాజు అన్నారు. గురువారం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పరీక్షలో విజేతకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలసుబ్రమణ్యం, జనవిజ్ఞాన వేదిక పుత్తూరు డివిజన్ అధ్యక్షుడు ఎం.నరేంద్ర, ప్రధాన కార్యదర్శి వి.విజయనాగు, పాఠశాల హెచ్‌ఎం భువనేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్వేషణా జ్ఞానాన్ని పెంపొందించుకోండి



విజేతలకు బహుమతులను అందిస్తున్న సమత విభాగం కన్వీనర్ శ్యామలదేవి



ట్యాబ్‌లను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

శ్రీరంగరాజపురం: అన్వేషణా జ్ఞానాన్ని ప్రతి ఒక్క విద్యార్థి పెంపొందించుకోవాలని సమత విభాగం కన్వీనర్ శ్యామలదేవి అన్నారు. ఈ సందర్భంగా మండలలో 49 కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమత విభాగం కన్వీనర్ శ్యామలదేవి మాట్లాడుతూ అశాస్త్రీయ విధానాలను విడనాడి శాస్త్రీయ విధానాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో నూతన విధానాలను ఆవిష్కరించాలన్నారు. దేశ భవిష్యత్‌కు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. అనంతరం చెకుముకి పోటీల్లో పాల్గొన్న 24 విద్యార్థుల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు స్థానిక సర్పంచ్ డిల్లయ్య, మాజీ సర్పంచ్ విజయబాబు విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. కార్యక్రమంలో ఈకే కండ్రిక సర్పంచ్ బాబు, కోటిరెడ్డిబాబు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత.. వందేళ్లు వర్ధిల్లు..

- అట్టహాసంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు చేపట్టిన నాయకులు

కార్వేటినగరం: సంక్షేమ ప్రదాత.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న .. వందేళ్లు వర్ధిల్లు అంటూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకాంక్షించారు. గురువారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజవర్గవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. గాండ్లమిట్ట కూడలిలో ఎంపీపీ లత, కృపాలక్ష్మి, జిల్లాప్రధాన కార్యదర్శి బాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. అదేవిధంగా పేదలకు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లోకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి శివప్రకాష్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి చేతుల మీదుగా సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. బలిజకండ్రిగ నుంచి పాలసముద్రం వరకు భారీ బైక్ ర్యాలీ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: మండలంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నుంచి పుల్లూరు క్రాస్ వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కన్వీనర్ పూర్ణచంద్రా రెడ్డి, ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ లక్ష్మీప్రియ ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేశారు. అనంతరం దాదాపు 1000 మందికి రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబి, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): మండలకేంద్రంలోని బస్టాండు వద్ద డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి, వెయ్యిమందికి అన్నదానం నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని తాటిమాకులపల్లిలో ఎంపీపీ హేమలతారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రం నుంచి భారతంమిట్ట క్రాస్ వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ సుకుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కృపాలక్ష్మి







వెదురుకుప్పం: అన్నదానం చేస్తున్న నాయకులు, కార్వేటినగరం: వృద్ధులకు అన్నదానం చేస్తున్న నాయకులు, శ్రీరంగరాజపురంలో ..







పెనుమూరులో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, తాటిమాకులపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ హేమలతారెడ్డి, జీడీ నెల్లూరులో

ఆడికృత్తిక ఉత్సవాల్లో ఉభయదారులకు అవకాశం

కార్వేటినగరం: మండలంలోని స్కంధపుష్కరిణి సమీపంలో వెలసిన కుమారగిరిపై వెలసిన వళ్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో నిర్వహించే వార్షిక ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో ఆసక్తి కలిగిన వారు ఉభయదారులు చేరవచ్చని ఆలయ అధ్యక్షుడు కే.కేశవరెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణనాయక్ అన్నారు. గురువారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆలయ అధ్యక్షుడు మాట్లాడారు. ఏటా నిర్వహించే ఆడికృత్తిక ఉత్సవాలలో ఉభయదారులుగా వ్యవహరించడానికి ఆసక్తి కలిగిన వారికి అవకాశం కల్పించామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ఒక్కరోజు స్వామిసేవలో పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

శ్రీరంగరాజపురం: మండలంలోని టీటీడీ సహకారంతో పెద్దతయ్యూరు గ్రామంలో ఆలయ నిర్మాణ పనులను టీటీడీ డీఈ సర్వేశ్వరయ్య, ఏఈ వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ టీటీడీ దేవస్థానం ఆలయం లేని గ్రామాలను గుర్తించి ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలను మంజూరు చేస్తోందన్నారు. అలాగే ఆలయానికి కావలసిన వనరులను టీటీడీ సమకూరుస్తుందన్నారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ వరదమ్మ, గ్రామస్తులు మణి, వెంకటేష్, చెంగల్రాయులు, రవి, తులసిమణి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.